ADIKAVINANNAYAUNIVERSITY, RAJAMAHENDRAVARAM

**Research and Consultancy Opportunities**

In a pathbreaking journey towards academic excellence, Hon'ble Vice Chancellor, Prof. M. Jagannadha Rao introduced research policies for incorporation of Research and Consultancy to the UG and PG programs of Science, Engineering and Humanities offered by the University.

These Research and Consultancy opportunities will be available for interested Industrial Experts and retired enthusiastic academicians as well as those willing to dedicate time and effort for the betterment of the University through research. Priority will be given to candidates with past experience in Research and Consultancy, teachers and doctorates. These positions are purely honorary and the responsibilities of recruited candidates include:

- To take up consultancy and research in collaboration with University faculty.
- Providing assistance and guidance to tap funding for research projects offered by various funding agencies.
- Student project guidance

**Please mail to wishtoserve@aknu.edu.in mentioning your experience and interests.

## 'నన్నయ'లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీకి అవకాశం

రాజానగరం: యూనివర్సిటీలోని కొన్ని కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు పరిశోధనల పై ఆసక్తి ఉన్న నిష్ణాతులకు అవకాశం కల్పించదలచామని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథరావు పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లోను, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మ్యాథ్‌మెటిక్స్, జియాలజీ, ఆక్వాకల్చర్ కోర్సుల్లో ఈ అవకాశాలు కల్పిస్తామన్నారు. సంబంధిత రంగాలలో పీజీలు చేసి రీసెర్చ్, కన్సల్టెన్సీ, టీచింగ్‌లో అనుభవం కలిగి పదవీ విరమణ చేసిన మేధావులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇది పూర్తి గౌరవ ప్రధానమైనదని, అభివృద్ధి చెందిన దేశాలలో మేధావులు తీరిక సమయాన్ని ఈ విధంగా సద్వినియోగం చేసుకుంటారన్నారు. యూనివర్సిటీ ఫ్యాకల్టీతో కలసి ప్రశ్నపత్రాలు ప్రచురించడంతోపాటు ఫైనలియర్ విద్యార్థులకు ప్రాజెక్టుల రూపకల్పనలో మార్గదర్శకులుగా వ్యవహరించే అవకాశం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

Thu, 25 June 2020
https://epaper.sakshi.com/c/52993153

## 'నన్నయ'లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీకి అవకాశాలు

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలల్లోని కొన్ని కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు పరిశోధనలపై ఆసక్తిగల నిష్ణాతులకు అవకాశాలు కల్పిస్తున్నామని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో బుధవారం దీనికి సంబంధించి విసి ఒక ప్రకటన విడుదల చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మాథ్యమెటిక్స్, జియాలజీ, ఆక్వాకల్చర్ కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంబంధిత రంగంలో పోస్టు గ్రేడ్యుయేషన్ పూర్తిచేసి రీసెర్చ్, కన్సల్టెన్సీ, టీచింగ్‌లో ఉద్యోగం చేస్తూ అనుభవం కలిగి యూనివర్సిటీలో సేవలందించేందుకు సమయం కేటాయించే నిష్ణాతులైన మేధావులు, ఉద్యోగ విరమణ పొందిన వారు దీనికి అర్హులన్నారు. వీరిలో పిహెచ్,డి ఉన్న వారికి ప్రాధన్యత ఇస్తామన్నారు. దీని ద్వారా యూనివర్సిటీతో అనుసందానమై పరిశ్రమలకు కన్సల్టెన్సీ సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే యూనివర్సిటీ ఫ్యాకల్టీతో కలిసి పరిశోధనా పత్రాలు ప్రచురించవచ్చునన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రాజెక్టు మార్గదర్శకం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి, అనుభవం, పరిశోధనలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తులు పంపేందుకు లేదా మరిన్ని సందేహాలకు wishtoserve@aknuedu.in మెయిల్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

Thu, 25 June 2020
epaper.prajasakti.com/

## 'నన్నయ'లో పరిశోధన, కన్సల్టెన్సీలకు అవకాశాలు: వీసీ జగన్నాథరావు

దివాన్‌చెరువు, జూన్ 24: నన్నయ విశ్వవిద్యాలయంలోని కొన్ని కోర్సుల్లో పరిశోధన, కన్సల్టెన్సీ చేసేందుకు ఆసక్తి గల నిష్ణాతులకు అవకాశాలు కల్పిస్తామని ఉప కులపతి ఆచార్య ఎం.జగన్నాథరావు బుధవారం తెలిపారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్, మెకానిక్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, సైన్స్, టెక్నాలజీ కళాశాలలో గణితం, జియోలజీ, అక్వాకల్చర్ కోర్సుల్లో పరిశోధన, కన్సల్టెన్సీ చేసేందుకు పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఆయా రంగాల్లో ఉద్యోగం చేసిన వారు, మేధావులు, ఉద్యోగ విరమణ చేసిన అనుభవజ్ఞులు దీనికి అర్హులన్నారు. వీరిలో పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యమిస్తామన్నారు. యూనివర్సిటీ ఫ్యాకల్టీతో కలిసి పరిశోధనా పత్రాలు ప్రచురించవచ్చని చెప్పారు. అఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రాజెక్టు మార్గదర్శనం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. దరఖాస్తులు పంపేందుకు, మరిన్ని సందేహాలకు wishtoserve@aknuedu.in మెయిల్ ద్వారా సంప్రదించాలని వీసీ కోరారు.

## 'నన్నయ'లో రీసెర్చ్, కన్సల్టెన్సీకి అవకాశం

**నన్నయ విశ్వవిద్యాలయం:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్, సైన్సు అండ్ టెక్నాలజీ కళాశాలల్లోని కొన్ని కోర్సుల్లో రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ చేసేందుకు అవకాశాలు కల్పిస్తున్నట్లు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. బుధవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సివిల్, మెకానికల్, జియాలజీ, గణితం, ఆక్వాకల్చర్ కోర్సులకు సంబంధించి ఆయా రంగాల్లో పీజీ, పీహెచ్‌డీ పూర్తిచేసిన వారితోపాటు అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యమిస్తామని చెప్పారు.